بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 27.12.2024 (Telugu)**

# ఘజ్వాత్, సరాయా (యుద్ధాల) నేపథ్యములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 27.12. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. నేడు కూడ కొన్ని సరాయా (యుద్ధాల)ను ప్రస్తావింతును. చరిత్రలో ఒక సరియ్య ప్రస్తావన లభిస్తుంది. అది సరియ్య జైద్ బిన్ హారిస (రజి) అనబడుతుంది. ఈ సరియ్య జమాదిఉల్ ఆఖిరహ్ హిజ్రీ ఆరవ సం॥లో బనూ జుజామ్ నగరమైన 'హుస్మా'లో జరిగింది. ఇది మదీనా నుండి ఎనిమిది రాత్రుల ప్రయాణ దూరంలో ఉండును.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రహ్మ) ఇట్లు వివరించిరి. ఈ సరియ్య తేదీ గురించి ఒక సందేహం ఉన్నది. దానిని ప్రస్తావించుట అనివార్యం. ఇబ్నె సాద్ మరియు అతని అనుసరణలో కొందరు చరిత్రకారులు ఈ సరియ్య తేదీని జమాదిఉల్ ఆఖిరహ్ హిజ్రీ ఆరవ సం॥అని వ్రాశారు. ఇదే సరైనదని వారు పేర్కొన్నారు. కాని అల్లామా ఇబ్నె ఖయ్యిమ్ జాదల్ మఆద్‌లో ఇట్లు వివరించాడు. ఈ సరియ్య హిజ్రీ ఏడవ సం॥లో హుదైబియా శాంతి ఒప్పందం తర్వా జరిగింది. నా దృష్టిలో ఒక వివరణను అల్లామా ఇబ్నె ఖయ్యిమ్ విస్మరించారు. అదేమనగా ఖైసర్‌తో భేటి కావడానికి దిహ్యా సీరియాకు రెండు సార్లు వెళ్లి ఉండవచ్చును. మొదటిసారి వారు స్వంతంగా వ్యాపారం కొరకు హుదైబియా శాంతి ఒప్పందం కంటే ముందే వెళ్లి ఉండవచ్చును. అప్పుడే ఖైసర్‌ను కలిసి ఉండవచ్చును. రెండవసారి హుదైబియా శాంతి ఒప్పందం తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరం తీసుకొని వెళ్లి ఉండవచ్చును. ఈ వివరణను బలపర్చునట్టి విషయం ఇబ్నె ఇస్‌హాక్ ఇట్లు వ్రాసెను. ఈ ప్రయాణంలో దిహ్యా (రజి) వద్ద వ్యాపార సామాగ్రి ఉండెను. హుదైబియా శాంతి ఒప్పందం తర్వాత చేసిన ప్రయాణంలో వ్యాపార సామాగ్రి ఉన్నట్లు స్పష్టంగా ప్రస్తావన లేదు. దిహ్యా (రజి) ఈ ప్రయాణం కేవలం వ్యాపారం కొరకు మాత్రమే చేసి ఉండవచ్చును. ఇబ్నె సాద్ కథకుడు ఈ రెండవ ప్రయాణంతో మొదటి ప్రయాణంను కలిపి ఖైసర్‌ను కలిసిన, శాలువతో సత్కరించబడిన విషయంను భావించి కలిపి వేయవచ్చును. అల్లాహ్‌కే అసలు విషయం తెలుసు.

ఇలాగే సరియ్య అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ప్రస్తావన కూడ లభిస్తుంది. ఈ సరియ్య షాబాన్ నెల ఆరవ హిజ్రీలో దౌమతుల్ జందల్ వైపు సంభవించినది.దీని వివరాలను హజ్రత్ మిర్జా బషీర్

అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. ఈ సరియ్య సన్నద్ధత, బయలు దేరుట గురించి అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రజి) ఆధారంగా ఒక ఆసక్తికర కథనంను ఇబ్నె ఇస్‌హాక్ వ్రాసెను. అదేమనగా ఒకసారి మేము కొందరం వ్యక్తులం అనగా హజ్రత్ అబూబకర్ (రజి), ఉమర్ (రజి), ఉస్మాన్ (రజి), అలీ (రజి) మరియు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కూర్చొని ఉంటిమి. ఒక అన్సారి నవయువకుడు వచ్చి వారి సల్లల్లాహు అలైహి వసల్లంను ఇట్లడిగెను. ఓ దైవ ప్రవక్త సల్లం విశ్వాసులలో ఉత్తముడు ఎవడు? వారు సల్లం ఇట్లు సమాధానమిచ్చిరి. ప్రవర్తనలలో ఉత్తముడైన వ్యక్తి. అతడు మరల ఇట్లు ప్రశ్నించెను. అందరికంటే గొప్ప నిష్టాపరుడు ఎవడు? వారు సల్లం ఇట్లు బదులిచ్చిరి. మరణంను ఎక్కువగా గుర్తుంచుకొని అందుకు ముందుగానే సన్నద్ధమైన వ్యక్తి.

హుజూర్ ఇట్లనిరి. సన్నద్ధత అంటే ఏమిటి. అల్లాహ్ తఆలాతో భయపడుట, అతని హక్కు చెల్లించుట, అతని ఆదేశాలను పాటించుట. మరణానికి సన్నద్ధత అంటే ఇదే. ఇది విన్న అన్సారి నవయువకుడు మౌనం దాల్చెను. అప్పుడు వారు సల్లం మమ్ములను ఉద్దేశించి ఇట్లనిరి. ఓ వలసదారుల పక్షం! ఐదు పాపాల నుండి నేను దేవుని శరణంను కోరుతాను. అవి ఎన్నటికి నా సమాజంలో ఏర్పడకూడదు. ఎందుకనగా అవి ఏ జాతిలో ఏర్పడినా దానిని సర్వనాశనం చేస్తాయి.

**ఒకటి:** బహిరంగంగా వ్యభిచారం, అశ్లీలతకు గురైన జాతిలో వాటి ఫలితంగా అంతకుముందు ప్రజలలో కనిపించని వ్యాధులు, రోగాలు ఆ జాతిలో ప్రబలడం మొదలవుతుంది. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం ఈ విషయం సాధారణమైనట్లు మనం చూస్తూనే ఉన్నాము. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దీని నుండి శరణు కోరిరి. ముస్లింలు దీని గురించి ప్రత్యేకంగా గమనించవలెను.

**రెండవది:** జోకుట, కొలసుటలో అవినీతికి పాల్పడిన జాతిలో దాని ఫలితంగా కరువు, కష్టం, ఇబ్బంది, పాలకుని తరపున దౌర్జన్యం వంటి ఆపద కలుగుతుంది. హుజూరె అన్వర్ ఇట్లనిరి. దీనిని కూడ చాలా గ్రహించవలసిన అవసరమున్నది. ఈ అవినీతి కూడ ముస్లింలో చాలా ఎక్కువ ఏర్పడినది. వారు దీనిని అర్థం చేసుకున్నచో బాగుండును! అహ్మదీయులు కూడ ఇటువైపు ప్రత్యేక దృష్టి సారించవలెను.

**మూడవది:** జకాత్, దాన ధర్మాలు చెల్లించుటలో అలసత్వం వహించిన జాతిలో దాని ఫలితంగా వర్షాలు తగ్గినవి. తాను పుట్టించిన పక్షులు, పశువుల మేలు దేవుని ఉద్ధేశం లేకున్నచో ఇటువంటి జాతిపై వర్షంను పూర్తిగా నిలిపి వేసేవాడు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇది దేవుని శిక్షకు సంకేతమే. దీని నుండి కూడ శరణం పొందవలెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. శరణం కోరండి. నేను కూడ శరణం కోరుతున్నాను.

**నాలుగవది:** ఏదేని జాతి దేవుని పట్ల, అతని ప్రవక్త పట్ల వాగ్దాన భంగానికి పాల్పడినచో వారిపై ఇతర జాతి అధికారం పొందును, అది వారి హక్కులను హరించడం మొదలు పెట్టును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం ముస్లింల పరిస్థితిని చూసినచో వారు తమ వాగ్దానాన్ని భంగపరుస్తున్నారు. అల్లాహ్ తఆలా కరుణించి, వారికి సద్బుద్ధి ప్రసాదించుగాక!

**ఐదవది:** ఏదేని జాతి విద్యావంతులు, మార్గదర్శకులు శాసనానికి విరుద్ధంగా తమకు అనుకూలంగా నిర్ణయాలు ఇచ్చినప్పుడు వారిలో అంతర్గత వివాదం, కలహాలు తప్పక మొదలైనవి. హుజూరె అన్వర్

ఇట్లనిరి. ఇప్పుడు ముస్లింలలో కూడ వర్గపోరు అధికమైనట్లు కనిపిస్తుంది. ఏ విషయాల నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శరణం కోరిరో అవే విషయాలు ప్రస్తుతం ముస్లింలో మనకు కనిపిస్తున్నాయి. అల్లాహ్ తఆలా కరుణించుగాక! మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విలువైన ఈ ఉపన్యాసంలో జాతుల అభివృద్ధి, క్షీణతకు కారణాలను స్పష్టంగా తెలుపబడెను. ముస్లింలు కోరినచో ప్రస్తుత కాలంలో వారికి ఒక గుణపాఠం ఇందులో గలదు. బహుశా! ముస్లింలు గ్రహింతురుగాక!

మరల ఫదక్ వైపు పంపబడిన సరియ్యా హజ్రత్ అలీ ఇబ్నె అబీ తాలిబ్ (రజి) ప్రస్తావన గలదు. ఈ సరియ్యా ఆరవ హిజ్రీ సం॥ షాబాన్ నెలలో సంభవించినది. ఫదక్‌లో బనూ సాద్ బిన్ బకర్ వైపు హజ్రత్ అలీ (రజి)ను వంద మందితో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపిరి. హిజ్రీ ఏడవ సం॥లో ఖైబర్ యుద్ధ సందర్భంన ఈ ప్రాంతం యుద్ధం చేయకుండానే వశమైనది.

ఇలాగే సరియ్యా హజ్రత్ అబూబక్ర్ (రజి) ప్రస్తావన కూడ లభిస్తుంది. ఈ సరియ్యా బనూ ఫజారా వైపు ఆరవ హిజ్రీ సం॥లో జరిగినది. అత్తబ్ఖాతుల్ కుబ్రా, సీరత్ ఇబ్నె హిశ్శామ్‌లో ఇట్లు వ్రాసి ఉంది. ఈ సరియ్యా హజ్రత్ జైద్ బిన్ హారిస (రజి) నాయకత్వంలో పంపబడెను. కాని ఈ సరియ్యాకు నాయకునిగా హజ్రత్ అబూబకర్ (రజి)ను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమించినట్లు సహీ ముస్లిం, సునన్ అబీ దాఊద్ ద్వారా తెలుస్తుంది. ఈ సరియ్యాలో ముస్లింల నినాదం **'అమిత్ అమిత్'** అని ఉండెను. హజ్రత్ సల్మ బిన్ అక్వ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఆ రోజు నేను నా చేతులారా ఏడుగురు వ్యక్తులను హత్య చేశాను. మరో కథనంలో తొమ్మిది మందిని హత్య చేసినట్లు గలదు.

ముగింపులో హుజూరె అన్వర్ ముగ్గురు మృతుల గురించి వివరంగా ప్రస్తావించిరి. వారిలో మొదటి ప్రస్తావన గౌ॥ తయ్యిబ్ అహ్మద్ బంగాలీ గారిది. వీరు ఖాదియాన్ దర్వేష్. వీరు 11 డిసంబర్ తేదీన 97 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్. వీరు బంగ్లాదేశ్‌లో జన్మించిరి. 1942వ సం॥లో వీరు అధికారికంగా బైఅత్ పత్రంను పూరించి అహ్మదియ్యత్‌లో ప్రవేశించు అనుగ్రహం పొందిరి. 1945వ సం॥లో మొదటిసారి వీరు జల్స సాలానా ఖాదియాన్‌లో పాల్గొన్నారు. అప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి)తో భేటి అయ్యే అనుగ్రహం లభించెను. ఖాదియాన్ పట్ల అమితమైన అభిమానం ఏర్పడినందున వీరు తర్వాత తమ మాతృ దేశానికి తిరిగి వెళ్లలేదు. వీరు రెండు సం॥ల వరకు గ్రామీణ ముబల్లిఘీన్ల ప్రత్యేక తరగతిలో విద్యనభ్యసించారు. అప్పుడే 1947వ సం॥లో దేశ విభజన సంఘటన జరిగినది. వీరు ఖాదియాన్‌లో ఉంటానని దరఖాస్తు పెట్టుకోగా ఆమోదించ బడెను. దర్వేషీ కాలంలో వివిధ చోట్ల డ్యూటీలు ఇచ్చే అనుగ్రహం వీరికి లభించినది. సదర్ అన్జుమన్ అహ్మదియ్య వివిధ కార్యాలయాలలో అనేక సేవలందించు అనుగ్రహం వీరికి లభించినది. 55, 56వ సం॥లో జమాఅత్ ఆర్థిక పరిస్థితి చాలా బలహీనంగా ఉండెను. జమాఅత్ అలవెన్సు చెల్లించే స్థితిలో లేనందున దర్వేష్‌ల ఆర్థిక భారం మేసే పరిస్థితి లేదు. కావున స్వంతంగా ఏదేని పని చేసుకొని తమకు ఏదైనా ఆదాయం పొందగలిగిన దర్వేశ్‌లు స్వంత ఆదాయ మార్గాలను అనుసరించాలని సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్ ప్రకటించెను. ఈ మార్గదర్శకాల ప్రకారం వీరు దారుల్ మసీహ్ బయట బాజారులో ఒక చాయె దుకాణం పెట్టుకొనిరి. తరచుగా అతిథులకు, పేదలకు వీరు ఉచితంగా చాయె

అందించేవారు.

విడాకులు పొంది వున్న కేరళకు చెందిన ఒక మహిళ ఆమిన గారితో వీరి వివాహం జరిగెను. ఆమెకు మొదటి భర్తతో అప్పటికే ఒక కూతురు ఉండెను. ఈ కూతుర్ని వీరు పోషించారు. కొంత కాలం క్రితం వీరి మోకాళ్లకు తీవ్ర నొప్పి వచ్చెను. తద్వారా నడవడం కష్టమైపోయెను. ఆపరేషన్ చేసుకోవాలని వైద్యులు వీరికి సలహా ఇచ్చిరి. కాని వీరు దీనిని ఒప్పుకోలేదు. చాలా దుఃఖంతో దుఆ చేయడం మొదలు పెట్టిరి. వీరిట్లు తెలిపిరి. ఒక రోజు రాత్రి నేను స్వప్నంలో ఇట్లు చూశాను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వచ్చి నాకు బహిష్తి మఖ్బరహ్‌లోని కొన్ని మొక్కలను తినిపించారు. దాని తర్వాత క్రమ క్రమంగా మోకాళ్ల నొప్పి తగ్గిపోయినది. అనంతరం వీరు తమ కోరిక ప్రకారం నమాజ్‌ల కొరకు మస్జిద్ అఖ్సా, మస్జిద్ ముబారక్‌లకు రావడం మరల ప్రారంభించిరి. వీరు ఖిలాఫత్ పట్ల అమితాభిమానం, సంబంధం కలిగి ఉండిరి. ఆటలతో వీరికి ఆసక్తి ఉండెను. అందుకే నవయువకులతో వీరికి అనుబంధం ఎక్కువగా ఉండెను. వారిని ప్రోత్సహించేవారు. ఆటల మైదానానికి వచ్చేవారు. ఈ విధంగా పిల్లలకు శిక్షణ కూడ లభించేది.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు ఆదేశం మేరకు దేశ విభజన సందర్భంన 313 మంది దర్వేష్‌లు ఖాదియాన్‌లో నివాసముండిరి. ఆయా దర్వేష్‌లలో వీరు చివరి వారు. ఇప్పుడు వీరు మృతి చెందారు. ఇక ఖాదియాన్‌లో ఏ దర్వేష్ మిగల లేదు. దర్వేష్ లేకుండా జరుగుతున్న మొదటి ఖాదియాన్ జల్సా ఇది. నేటి నుండి మొదలైనది. త్యాగాలు సమర్పించిన తమ పెద్దల ఆచారాలను ఇప్పుడు ఖాదియాన్‌లో నివాసముంటున్న క్రొత్త తరం విశ్వసనీయత, విధేయతతో ఖాదియాన్‌లో తమ జీవితాలను గడుపుతు కొనసాగించవలెను. అల్లాహ్ తఆలా వారిని ఇందుకు అనుగ్రహించుగాక!

ఇదే విధంగా గౌ॥ మిర్జా ముహమ్మద్ దీన్ నాజ్ గారు (సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్యా రబ్వా పాకిస్తాన్), గౌ॥ అక్మూరాత్ కాకయీఫ్ గారు (జాతీయ సదర్ జమాఅత్ తుర్కమానిస్తాన్)ల వివరాలను విస్తారంగా ప్రస్తావించి ఈ ముగ్గురు మృతుల పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించి, మృతుల క్షమాపణ, స్థాయి అంతస్తులు పెరగాలని దుఆ చేసిరి.

---

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*